REGD. NO. A. 18

ఒక ప్రతి 0-20 న. పై

శుక్రవారం 8-12-61

# జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 33 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 49



ఆంధ్ర కాంగ్రెస్ నాయకులు ఆశాభంగంతో హైదరాబాద్‌కు తిరిగివచ్చారు.

# రాష్ట్రంలో తిరుగా అల్లూరి-సంజీవయ్య ఏకం?

# ఆంధ్ర వ్యవహారం మొదటికివచ్చుటకు కారణం ఇదేనా?

★

## అధిష్ఠానవర్గం సానుభూతితో నిర్ణయాధికారాన్ని శ్రీ సంజీవరెడ్డి చేజిక్కించుకున్నారా?

o

## రాష్ట్రపతి ఎన్నిక ప్రసక్తికూడా!

(మా హైదరాబాదు విలేకరి)

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నీలం సంజీవరెడ్డి మళ్ళీ ఆంధ్రకు నాయకుడుగా రావాలని ప్రయత్నిస్తున్నారనీ, ఇది తనకు సరిరావటా గిట్టదనీ, ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య రైల్వే మంత్రి శ్రీ జగజీవన్ రామ్‌గారితోను, పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి శ్రీమతి ఇందిరా గాంధీతోను గతవారం ఢిల్లీలో స్పష్టముగా విన్నవించినట్లు అత్యంత విశ్వసనీయముగా తెలియవచ్చింది. అదీగాక సెలెక్షనుకు ముందుగానే యెన్నికల అనంతరం ప్రదేశ్ లెజిస్లేచర్ పార్టీ నాయకుడుగా యెవరుండాలో ముందుగానే అధిష్ఠాన వర్గంవారు తేల్చుకుని, కావలసిన కార్యక్రమానికి అనుకూలంగా, అభ్యర్థుల నిర్ణయం జరగాలని కూడా వారుకోరారట.

అందువల్లనే తనతో కలసివున్నట్లు నమ్మించి, మోసగించినట్లుగా, అల్లూరిపై శ్రీ సంజీవరెడ్డిగారు చూపులు చూడటంకూడా జరిగిందని తెలిసింది.

మళ్ళీ రాష్ట్ర రంగంలో అల్లూరి — సంజీవయ్యలు ఏకమై, యీ కొత్త పరిస్థితిని తెచ్చిపెట్టినందున శ్రీ సంజీవరెడ్డిగారు మరో కొత్త యెత్తు వేశారట.



ఆంధ్ర రాజకీయాలలో పునః ప్రవేశం?

కేంద్ర ఎన్నికలసంఘం నియమించిన ఉపసంఘమువారు, ఆంధ్ర జాబితాపై ప్రాథమిక పరిశీలనలు జరిపిన హుమాయూన్ కబీర్ సంఘమువారు గావించిన శిఫారసులనుకూడా శ్రీ సంజీవరెడ్డి అంగీకరించక, ప్రతిపేరు విషయంలోను అంతా మొదటికి తెచ్చిపెట్టారట. అందువల్లనే అంతా ఏకగ్రీవంగా, సాఫీగా నడిచిపోయిందనుకున్న ఆంధ్ర వ్యవహారం మళ్ళీ బజారుపాలైపోయింది.

కేంద్ర ఎన్నికల సంఘంలో శ్రీ ధేబర్; ఇందిరా గాంధీ, జగజీవన్ రాం గారలు అల్లూరి, సంజీవయ్య గారలను బలపరచినా వారి ఆటలు సాగనీకుండా కమిటీలోని ఇతర సభ్యులను శ్రీ సంజీవరెడ్డిగారు నేర్పుగా తమవైపు త్రిప్పుకున్నారనిపించింది ఢిల్లీ వ్యవహారం చూస్తే.

కేంద్రమంత్రి త్రయం శిఫారసులలోకూడా చాలావాటికి అభ్యంతరం తెలిపి, వాటన్నింటిని పరిష్కరించేసుత్తాధికారమును శ్రీ లాల్ బహదూర్ శాస్త్రితో కలసి, జాయింట్ గా చేజిక్కించుకున్నారు. ఆంధ్రలో మనుష్యులు, ఆ రాష్ట్రం వ్యవహారాలు తనకు క్షుణ్ణంగా తెలుసుననీ, ముఖ్యమంత్రి పేరు ముందుగానే చూచాయగానైనా బైటపెట్టుకుంటే అక్కడ కాంగ్రెస్ కొంపలో చిచ్చుపెట్టినట్లే అవుతుందనే బెదురుతో, ఇతర అధిష్ఠానవర్గం సభ్యుల సానుభూతి బలిమితో ఆంధ్ర జాబితా తుదినిర్ణయాధికారమును, చాకచక్యంగా చేజిక్కించుకోగల్గారట శ్రీ సంజీవరెడ్డి.

ఐతే అల్లూరి, సంజీవయ్యల తృప్తికోసం మాత్రమే తుదినిర్ణయాలు నెహ్రూజీతో సంప్రదించియే గైకొంటామని మాటయిచ్చారట. ఈలోగా ఉత్తరప్రదేశ్ వ్యవహారం మీదుగానైతేనేమి, లేక పంజాబ్ విషయంగానైతేనేమి మెంత్రానికి శ్రీమతి ఇందిరా గాంధి మనసుకూడా తనవైపు మళ్ళించుకొనేందుకుకూడా ప్రయత్నం ప్రారంభించారని వినికిడి.

—కొరవ 7-వ పేజీలో

# ఎలక్షన్ ముచ్చట్లు

## కొండయ్యవిషయం పునఃపరిశీలనకురాకపోవచ్చు- బుచ్చికి నానాదాస్ స్థానంలో వెంకయ్యా?- జనసంఘం అభ్యర్థులు-కమ్యూనిస్టు, స్వతంత్ర సర్దుబాట్లు

### బుచ్చి అభ్యర్థి మార్పు

ఢిల్లీలో నెల్లూరుజిల్లాకు సంబంధించినంతవరకు కాంగ్రెస్ అభ్యర్థుల నిర్ణయం పూర్తిగా పరిష్కారమైపోయినట్లే యీకువచ్చిన వార్తలు తెల్పుతున్నవి. గతవారం మేము ప్రకటించినవిగాక, మరొక స్థానం— బుచ్చి—లోకూడా కేంద్రఎన్నికలసంఘం మార్పుచేసింది.

బుచ్చిలో ప్రదేశ్ ఎన్నికలసంఘం సిఫారసుచేసిన శ్రీ యం. నానాదాసును తొలగించి, వారిస్థానంలో కోరుకొని పోటీచేసే అవకాశం శ్రీ బెజవాడ గోపాలరెడ్డి గారికిచ్చినట్లు తెలుస్తున్నది. బహుశా ఇచ్చట అన్నారెడ్డిపాలెం పంచాయతీ అధ్యక్షుడు, హరిజన అభ్యర్థులందరిలో పలుకుబడిగలవాడుగా, అనిరోజకవర్గంలోని కాంగ్రెస్ వాదులందరికి ముఖ్యుడుగా చెప్పబడే శ్రీ భీమనాటి వెంకయ్య ఈస్థానంలో కాంగ్రెస్ అభ్యర్థిగా నియమింపబడవచ్చునని వూహింపబడుతున్నది.

### జరిగిన మార్పులు

గతవారం మేము సూచించినట్లు కనిగిరి శ్రీ లక్ష్మిరెడ్డి గారి బదులు, శ్రీ మాలా

—కొరవ 7-వ పేజీలో

బేటరీలైట్ ఉచితం

****** మంచి అవకాశము ******

నిర్మల గిఫ్ట్ కూపన్లు పొందండి

నిర్మల స్పెషల్ కాఫీపొడి ప్యాకెట్లు మూడు సైజులలో గిఫ్ట్ కూపన్లు వేయబడును. కనుక వాడుకదార్లు ఈ క్రిందివిధముగా కూపన్లు ఇచ్చినవారికి ఒక యిండియన్ పైలట్ పేనాగాని లేక యిండియన్ యెవరెడి బ్యాటరీలైటు (2 సెల్సులతో వున్నది) గాని ఉచితముగా ఇవ్వబడును.

| | | | |
|---|---|---|---|
| 400 | గ్రామ్సు | కూపన్లు | 25 |
| 200 | ,, | ,, | 50 |
| 100 | ,, | ,, | 100 |

యీప్రకారం కూపన్లు యీ క్రింది అడ్రసుకు పంపవచ్చును.

గ్రామ్సు : నిర్మల

ఫోన్ : 280

నిర్మల కాఫీ వర్క్సు

ట్రంకురోడ్డు—నెల్లూరు

# ఎలక్షన్ సన్నాహాలు

★ ★ ★ పరిశీలకుడు ★ ★ ★

## ● పలుకుబడికంటే ప్రచారమెక్కువగావున్న స్వతంత్ర
## ● రెట్టింపుబలానికి కమ్యూనిస్టుల వ్యర్థప్రయత్నం
## ● ద్రవిడమున్నేత్రకజగం చుట్టూ ప్రతిపక్షాలు
## ● తీర్థక్షేత్రమైన ఢిల్లీ జంతర్‌మంతర్‌రోడ్డు


### స్వతంత్రపార్టీ ఎన్నికావకాశాలు

ఆగ్రా మహాసభ విజయోత్సాహంతో స్వతంత్రపార్టీ నాయకులు ప్రతినిధులు తిరిగి వచ్చారు. ఆగ్రా సభకు 50 వేలమంది ప్రజా సమూహం చేరడంతో శ్రీ రాజగోపాలాచారి స్వతంత్రపార్టీ నాయకులు సంబరపడ్డారు. ఆగ్రా ప్రాంతంలో మంచి పలుకుబడిగల శ్రీ యస్. కె. డి. పాలివాల్ కృషివల్ల స్వతంత్ర పార్టీ విజయవంతమైనదే కాని స్వతంత్రపార్టీ కార్యక్రమం ఆకర్షణవల్లకాదు. ఆగ్రాసభ, శ్రీ పాలీవాల్ వ్యక్తిగత విజయంగా చెప్పతగి వుంటుంది.

ఆగ్రాలో స్వతంత్రపార్టీ ఎన్నికల ప్రచారానికి తురిమె రుగులు దిద్దబడ్డాయి; ఎన్నిక వ్యూహం రచింపబడింది. స్వతంత్రపార్టీకి ప్రజలలో పలుకుబడికంటే ప్రచారమే అతిశయంగా వున్నట్లున్నది. స్వతంత్రపార్టీ ఎన్నిక విజయావకాశాల గురించికూడ ఆ పార్టీ నాయకులు గొప్పగా చెప్పుకోవడమే కాని ఆ పార్టీ కార్యక్రమాన్ని పరిశీలించినపుడు అది నిజంగా ప్రజలను ఆకర్షించగలదా అనేదికూడ సంశయాస్పదమే. స్వతంత్రపార్టీ అధ్యక్షులు ఆచార్య రంగాగారు కొన్ని రాష్ట్రాలలో తమపార్టీ రాజ్యాధికారాన్ని వహించగలదని చెప్పారు. మద్రాసు, గుజరాత్, రాజస్థాన్, బీహారు రాష్ట్రాలలో మెజారిటీ సంపాదించగలమని ఆశపడటంతప్పు ఆ రాష్ట్రాలలో స్వతంత్ర పార్టీ పాలకవర్గ పార్టీ కావడం దుస్సాధ్యం. మహా వస్తే, పార్లమెంటులో ప్రధాన ప్రతిపక్షంగా గెలుపొందితే పొందవచ్చు నేమో కాని అది పాలకవర్గం కావడం అసూహ్యమైన విషయం.

అసలు స్వతంత్ర పార్టీనాయకులు చెప్పే మాటలకు, పరిస్థితులకు పొంతనంలేదు. మిత వాదపార్టీగా లౌకికదేశమైన భారతదేశంలో స్వతంత్రపార్టీకి విజయావకాశాలు చాల పరిమితం. మత దృక్పథం. ఆ పార్టీకి లేనిమాట వాస్తవమే కాని, వారు కులమతపార్టీలైన ద్రవిడమున్నేత్రకజగం, జనసంఘం, అకాలీ దళంతో ఎన్నికల పొత్తుకు తాపత్రయపడటం చూస్తే స్వతంత్రపార్టీ ఆశయాలకు, ఆచరణకు ఎక్కడ సామ్యంకనుపించదు. స్వతంత్ర పార్టీ ఆశయాలు గాంధీజీ ఆశయాలేనని స్వతంత్రపార్టీ నాయకులు చెప్పడం ఆశ్చర్యంగావుంది. గాంధీజీ దరిద్రనారాయణుల ప్రతినిధి. కాగా స్వతంత్రపార్టీ, సంస్థానాధీశ్వరుల భూస్వామ్య జమీందారీ అభివృద్ధి నిరోధకవర్గాల ప్రతినిధిగా వ్యవ

—కొరవ 11-వ పేజీలో



నిజమైన గాంధీవాది, దేశభక్తుడు, త్యాగి, వినిర్మలచరితుడు, రాజర్షి రాష్ట్రపతి డాక్టరు రాజేంద్రప్రసాద్ 3వేది 77ఏండ్లు నిండి 78వ ఏడు ప్రవేశించినది. భారత ప్రజల ప్రేమ పాత్రుడు, గౌరవ భాజనుడైన శ్రీ రాజేన్‌బాబుకు 'జమీన్‌రైతు'శుభాకాంక్షలందజేస్తున్నది. శతాయుష్మాన్‌భవ!

1960 మే నెలలో ప్రారంభమైన గాంధీజీ శాశ్వత స్మృతిచిహ్న నిర్మాణం రాజఘాట్‌లో శీఘ్రగతి జరిగిపోతున్నది. సమాధివద్ద రాళ్ళను మలస్తున్న శిల్పులను ఈ చిత్రములో చూడవచ్చు. గాంధీజీస్మృతిచిహ్న నమూనా పోటీలో ఉత్తమంగా నిర్ణయింపబడిన నమూనానానుసరించి యీ నిర్మాణం జరుగుతున్నది.



# తెలంగాణా మద్యనిషేధం : సాధూజీ దీక్ష

## విరమింపజేయుటకు సర్వోదయ కార్యకర్తలు జేసిన కృషి విఫలత

(మా హైదరాబాదు విలేఖరి)

తెలంగాణా జిల్లాలకుకూడా మద్యనిషేధ చట్టం విస్తరింపచేయాలనీ, యీ విషయంలో ప్రభుత్వం తక్షణం ముందుకురావాలని కోరుతూ గత రెండేళ్లుగా సాధూ సుబ్రహ్మణ్యం నాయకత్వాన నిర్మాణకార్యకర్తలు తెలంగాణాలో ప్రచారంసాగించి, ప్రజాభిప్రాయాన్ని మద్యనిషేధమునకుఅనుకూలంగా చాలావరకు మరల్చగల్గారు.

ప్రజాభిప్రాయాన్ని అనుకూలంగా మరల్చగల్గుతున్నారేగానీ ప్రభుత్వ అభిప్రాయం మాత్రం యింకా సందిగ్ధంగానేవున్నది.

కృష్ణాజిల్లానుండి నల్గొండజిల్లాకు మార్పబడిన మునగాల పరగణాలో, అమలులో వున్న మద్యనిషేధం తొలగిపోవటంతో నిర్మాణకార్యకర్తలు తీవ్రోద్రేకపరులై ఆ పరగణాలో మద్యనిషేధ పునరుద్ధరణకై గత సంవత్సరం మద్యనిషేధయాత్రలు, సభల నిరసనలతో మొత్తంమీద ప్రభుత్వాన్ని సంకటపరిచారు. నాటినుండి, నిర్మాణకార్యకర్తలు సమష్టిగోత్సాహంతో తెలంగాణా అంతటకు మద్యనిషేధం విస్తరింపచేయుటకు అనుకూలంగా విస్తృత ప్రచారోద్యమాన్ని ప్రారంభించి, తెలంగాణాలోనిపంచాయతీల, ప్రజా ప్రతినిధుల అనుకూలతను సాధించగల్గారు.


తెలంగాణా శాసనసభ్యులు 105 మందిలోను 50 మంది తెలంగాణాలోకూడా వెంటనే మద్యపాన నిషేధం అమలుజరుపా లని కోరుతూ ప్రాంతీయ సంఘంలో ప్రతిపాదించటం, యీ సమస్యపై ఆ మధ్యన ప్రాంతీయసంఘంలో రెండురోజులు అపంపూర్ణంగా చర్చలు జరగటంకూడా అయింది. తెలంగాణా ప్రజానాయకుడుగ ప్రతీతికెక్కిన రాష్ట్రీయకముఖ్యమంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డిగారుకూడా యీ సాంఘిక సంస్కరణకు అనుకూలతను ప్రకటించారు. అవాడే అంతా అనుకున్నారు యిక తెలంగాణాలో మద్యపానానికి రోజులు దగ్గర కొచ్చాయని.

కాని రాష్ట్ర ఆర్థిక దుస్థితి అనే సాకుతో మద్యనిషేధం విస్తరణవల్ల ప్రభుత్వానికి రు 10, 12 కోట్లు ఆర్థికంగా దెబ్బ తగులుతుందనీ, యీ లోటును పూడ్చుకోవటం దుస్తరమవుతుందనీ, అందువల్ల అభివృద్ధి కార్యక్రమాలు కొన్ని తగ్గి-చుకోవలసి వస్తుందనీ ఆర్థికమంత్రిగారు హెచ్చరించటంతో, మళ్ళీ నిర్మాణ కార్యకర్తలలో నైరాశ్యం బయలుదేరింది.

ఇక యీ స్థితిలో ప్రజాభిప్రాయాన్ని మరింత తీవ్రతరంచేసి ప్రభుత్వంపై అన్నివిధములైన ఒత్తిళ్లు తేవటం, మద్యనిషేధ ప్రచారకుల కర్తవ్యంగా మిగిలిపోయింది.

ఆదినుంచి మద్యనిషేధవుద్యమానికి నాయకత్వంవహించిన శ్రీసాధు సుబ్రహ్మణ్యంగారు మరొకసారి కన్నుతెరచారు. నిజామాబాద్ జిల్లాలో మద్యపాననిషేధ చైతన్యయాత్రను జయప్రదంగాసాగించి, ప్రజల చైతన్యస్థాయిని

—కొరవ 12-వ పేజీలో.


ప్రఖ్యాతిజెందిన 'బుష్' రేడియోలు యిచ్చట దొరకును

★★★★ రేడియో హౌస్ ★★★★

(గాంధివిగ్రహం ఎదుట)

ట్రంకురోడ్డు — నెల్లూరు

ఏటువంటి రేడియో అయినను, రేడియో సాంకేతిక విద్యార్థులు గలిగిన నిపుణులచే చక్కగా - తృప్తికరంగా బాగుచేసి యివ్వగలము.




## ★ బౌల్స్‌వంటివారి సంకల్పశుద్ధిని బలపరచి, అమెరికా ఆదర్శంగా సంచరించవలెను

## ★ కువైట్ సభ్యత్వానికి వ్యతిరేకంగా రష్యా వీటో

## ★ కటాంగాయుణం సమూలంగా నిర్మూలించవాలె

అమెరికానుంచి ప్రపంచ శాంతికి ఒక ఆశాకిరణం ప్రసరించింది. చెస్టర్ బౌల్సును ఉపవిదేశాంగమంత్రి పదవినుంచి తీసి, ఆసియా - ఆఫ్రికా - లాటిన్ అమెరికా దేశాల మంత్రిగా చేశారు. బౌల్స్ విదేశాంగ మంత్రిగావలసివుండేను. కాని కారణాంతరాలవలన ఆయనను అంతకు క్రిందిస్థానంలో వుంచారు. అది ఆయనకూ బాధగావుండేను. ఆ పదవిలో ఆయన చేయగల్గినది విశేషంగా లేకుండేను. అందువలన ఈ మార్పు జరిగింది. ఇప్పటిపదవి బౌల్స్‌శక్తిసామర్థ్యాలను ప్రకాశింపజేస్తుంది. భారతదేశంలో బౌల్స్‌ధాయ్ దిగ్విజయంగా సాగించిన కృషిని తలకిత్వదు అద్భుతమైన అతి విశాలమైన రంగంలో అతడు సార్థకంచేయగలడు.

కాని బౌల్స్ సాహసానికి అమెరికా ప్రభుత్వం నిశ్చింతగా, గట్టిగా సాయపడవలెను. సాహసంతో కెన్నెడీ ప్రభుత్వాన్ని వరించకపోతే, బౌల్స్ ఉద్యోగం నిరర్థకం. క్రుష్చెవ్ మహాశయునికి సరియైన జవాబును బౌల్స్ రంగంనుంచి కెన్నెడీ ఇవ్వగలడు. 'ఇంపీరియలిస్టు' (సామ్రాజ్యవాది) అని రష్యా నియంత - అతడు నడిపించే ఎర్రటి ఉద్యమం కెన్నెడీ ప్రభుత్వాన్ని నిందిస్తున్నది. అది అబద్ధం అని అల్జీరియానుంచీ, అంగోలానుంచీ, అర్జెంటైనానుంచీ, ఇండోనేషియానుంచీ వినిపిస్తే, ఇక నిర్భయంగా కెన్నెడీ రష్యా నియంతను ఎదిరించి కలకగలడు.

ఆఫ్రికా పసమస్య పాశ్చాత్య రాజ్యాల సామ్రాజ్యశాహీతో ముడిబడివున్నది. దానితో తనకు పొత్తులేనే లేదని, నాటో కేవలం ఎర్రటి రాజ్యాల దూకుడు నెదిరించడానికి కావలసిన రక్షణ శ్రేణిమాత్రమేనని ఆఫ్రికాలోని స్వతంత్ర రాజ్యాలను, అస్వతంత్రప్రాంత విమోచనోద్యమ నాయకులను అమెరికా నమ్మించవలెను.

లాటిన్ అమెరికాలోని అమెరికన్ (కెన్నెడీరాజ్యం అమెరికా సంయుక్త రాష్ట్రమని పిల్వబడుతుంది. సాధారణంగా దానిని అమెరికా అంటారు) పెట్టుబడిదారుల,

## ★ పెండ్లిండ్లు ★

### గోగినేనివారి పెండ్లి

'షా' మైక అధిపతి శ్రీయుతులు గోగినేని వెంకటేశ్వరరావుగారి తనయ ఆయుష్మతి 'షారాణి'కి, కోయంబత్తూరు కస్తూరిమిల్సు అధిపతి శ్రీ సుందర్ ఉత్తమరామస్వామి నాయుడుగారి తనయుడు ఆయుష్మంతుడు నరగుణంగారికి 3 తేది ఉదయం మదరాసు మౌంటురోడ్డు 'అబర్ట్స్‌బరీ' భవనమున వివాహము జరిగినది.

ఈ వివాహానికి పంపిన ఆహ్వానాలే వివాహముయొక్క ఘనతను చాటుతవి. మన దేశంలోనివారికి పంపిన ఆహ్వానాలు యువతుల చేతిపంచులవలె ముచ్చటగా ముస్తాబు చేయబడినవి. దానిని చూచిన ఏయువతికైనా పెండ్లికిపోవలెనని తప్పక ఉత్సాహకదురుతుంది. ఇకపోతే అన్యదేశాలకుపంపిన ఆహ్వానాలు ఆదర్శయుతంగా తీర్చబడినవి. ఆహ్వానం ముఖపత్రమున హిందూదేశపు పటమునుచేసి అందులో కశ్మీరు, హస్తినాపురం, ఆగ్రా, కాశీ, కలకత్తా, బొంబాయి, భువనేశ్వరం మున్నగుయాత్రాస్థలములతో పాటు; గూడూరులోని షామైకా, కోయంబత్తూరులోని కస్తూరీ మిల్లులనుకూడ గుర్తించి, యీ పెండ్లికి రావడమంటే యీమైకా, వస్త్రోత్పత్తి పారిశ్రామిక కేంద్రములసందర్శించు అవకాశమనుకూడ విస్తాయీఆహ్వానము; వారిని ఆకర్షించుచున్నదన్నమాట. ఎంతటి ఉన్నతమైన భావము.

తర్వాతపెండ్లి: కృష్ణ—కావేరి రెండు నదీజలాలు 'అబర్ట్స్‌బరీ'లో కలిసినవన్నట్లుగా కోయంబత్తూరు గూడూరు కారులు ఆ యావరణంలోకి ఉప్పొంగి ప్రవహించినవి. మూడు నదిఎకరాల స్థలం కార్లతో నిక్కటిల్లిపోయింది.

వచ్చిన ప్రతి కారూ పెండ్లిపందిరి ముఖద్వారమున ఆగేట్టు ఏర్పాటు చేసికున్నారు. ట్రాఫిక్ పోలీస్ యీ కార్యమున తోడ్పడినది. అప్పటి, ఆ ద్వారమునందే, శ్రీ గోగినేని వెంకటేశ్వరరావుగారు, వారి సతీమణి, బిడ్డలు వచ్చినవారిని స్వీకరించుటకు నిలబడినారు. ఆ దృశ్యము చూస్తుంటే నాకు ఒళ్లు పులకరించిపోయింది. ఆహూతులు ఒక్కరూ తప్పించుకపోయేందుకు వీలేలేదు. వచ్చిన

—కొరవ 12-వ పేజీలో.


శ్రీ కె. యు. నరగుణం — సౌభాగ్యవతి షారాణి.
(ఫోటో : ఫోటో ఆర్ట్ సెంటరు, మద్రాసు.)

వ్యాపార ప్రముఖులు కంపెనీలు కంట్రోల్ చేసే పత్రికలు వ్రాసే వ్రాతలను లక్ష్యపెట్టక నిజం తెలుసుకుని, తనవారికి నిష్ఠూరంగా కనిపించినా, అమెరికా ప్రభుత్వం ఆయా లాటిన్ అమెరికా దేశాల ఆర్థిక దాస్యవిమోచనానికి తోడ్పడితే (బ్రిటన్ తన కాలనీలను విధిలేక ఉత్సాహంతో విసర్జిస్తున్నట్లుగానే) అమెరికాకు కీర్తి, బలము లభించగలవు. కాస్ట్రోలిక పుట్టుకరారు. కాస్ట్రో తలిదండ్రులు అమెరికా అవివేకం, విదుపలేని తృష్ణ.

లాటిన్ అమెరికా సమస్యను జయప్రదముగా అమెరికా పరిష్కరించుకుంటే, తూర్పు యూరపుకు రాజకీయ విమోచనం లభ్యమవుతుంది. 'సామ్రాజ్యవాది' యైన అమెరికా మిత్రమండలి 'బూచి'ని చూపి, తన గుప్పిట్లో రష్యా తూర్పు యూరప్ దేశాలను పెట్టుకొనగల్గుతున్నది. ఆ 'బూచి' మాయమయితే, తూర్పు యూరప్‌లోని ఎర్రటి దేశాలన్నీ క్రమక్రమంగా కనీసం యుగోస్లావియావలె పరివర్తనాన్ని పొందగలవు. పిమ్మట ఎర్రటి లోకానికీ, ఇతర ప్రపంచానికీ సామీప్యం సాధ్యమవుతుంది. ఇది రాజ మార్గము.

ప్రస్తుతం అమెరికా వక్రమార్గగామి; అర్థరహితమైన వ్యర్థమార్గానుసారి. రష్యా పిడికిటిలో పడి 'దాస్యమనుభవించే దేశాలను' విడిపిస్తామని అమెరికా - పాశ్చాత్యరాజ్యమండలి ప్రగల్భాలు పల్కి, 'స్వతంత్ర యూరప్' ఉద్యమానికి పవిత్రమైన ప్రోత్సాహాన్నిచ్చి, తీరా హంగరీ విప్లవం వచ్చేసరికి, అమెరికా కాళ్లు కాపరాపించి; మర్మాగ్నంగా, బ్రిటన్, ఫ్రాన్సులు ఇస్రాయిల్‌తో కలిసి సూయజ్ మీదకు దూకి, హంగరీ మరణాన్ని మరపించారు. హంగరీ ప్రజకు రష్యా టాంకులకం పెమించిన అత్యాచారాన్ని మరచి, నైమాతే (గ్రౌండి ప్రధాని) చేశారు!

అమెరికా - దాని మిత్రమండలి ఎర్రటి దేశాల ప్రజల విమోచనాన్ని తూర్పు జానంవదిలించి, ఆఫ్రికా విమోచనాన్ని—లాటిన్ అమెరికా ఆర్థికాభ్యున్నతిని సాధిస్తే ఎర్రటి

—కొరవ 12-వ పేజీలో


## రైతులకు సంతోషవార్త!

ఎరువుల ఉత్పత్తి, వ్యాపారాలలో అనుభవపరులమైన మేము

## ప్యారీ కంపెనీ ఎరువుల

డిస్ట్రిబ్యూటర్లుగా నెల్లూరు, కోవూరు, గూడూరు తాలూకాలకు నియమింపబడినామని తెల్పుటకు మిక్కిలి సంతోషించుచున్నాము.

ఇకనుండి రైతులు ప్యారీ కంపెనీవారి సూపర్ ఫాస్ఫేటు, అమ్మోనియం ఫాస్ఫేటు, బోన్ సూపర్, సల్ఫేట్ ఆఫ్ పొటాష్, మ్యూరేట్ ఆఫ్ పొటాష్‌లు మావద్ద పొందవచ్చును.

## ఆంధ్ర బోన్ మిల్లు కంపెనీ,

స్టోన్‌హవుస్‌పేట (రేవాలవారిసందు) నెల్లూరు

—ఫోన్ : 67

రైతు లోకం * * *

# పశ్చిమ గోదావరిలో అమల్లో వున్న సాంద్ర వ్యవసాయం

:o:

## ప్రతి కమతానికి ఒక అధికోత్పత్తిప్రణాళిక - కోరిన ఎరువులు, కావలసిన ఋణాలు, అవసర సలహాలు, మంచి విత్తనాలు

మన ఆంధ్రప్రదేశ్‌లో గత (రబీ) కాలంలో పశ్చిమగోదావరిజిల్లా రైతులు 40 లక్షలరూపాయలవిలువగల 13,000 మెట్రిక్ టన్నుల (1,56,000 బస్తాల) వరి ధాన్యం అధికంగా పండించారు. ఒక్క వరివిషయంలోనే గాక, యితర పంటలవిషయంలోకూడా వీరు అధికోత్పత్తి సాధించారు. ఆ జిల్లాలో సాంద్ర వ్యవసాయపథకాన్ని అమలుజరపుట మూలకంగా యీ అధికోత్పత్తి సాధించబడింది.

సాంద్రవ్యవసాయ పథకం అంటేఏమిటి? ఈ పథకంప్రకారం రైతులకు కావలసిన రసాయనికపు ఎరువులు, మేలురకపు విత్తనాలు, సస్యసంరక్షణకై మందులు, కావలసిన పనిముట్లు, మేలురకపు వ్యవసాయ పనిముట్లు సకాలంలో రైతులకు సరఫరాచేయుట జరుగుతోంది. అలాగే రైతులు వీటిని కొనుక్కోటానికిగాను జాప్యం లేకుండా అప్పులు మంజూరుచేయుట, రైతులుపండించిన ధాన్యాదులు నిలువచేయుటానికవసరమైన గిడ్డంగులు, సరియైన ధరలు రాబట్టడానికిగాను తగు మార్కెటింగు సౌకర్యాలు ఏర్పాటుచేయుట కూడా యీ పథకంలో వుద్దేశించబడింది. అంతేగాక రైతులకు కావలసిన సాంకేతిక సహాయం ఆలస్యంలేకుండా అందజేయుటకుగాను, ఈ పథకంక్రింద ప్రత్యేక సిబ్బంది నేర్పాటుచేశారు. ఈ పథకంప్రకారం ప్రతి రైతు కమతానికి, అధికోత్పత్తి ప్రణాళిక నొకదాన్ని తయారుచేసి అయిదేండ్లలో ఆ

—కొరవ 10-వ పేజీలో



తెగులు తగిలిన వరి పైరుకు మందు స్ప్రే జేయబడుతున్న పశ్చిమ గోదావరిజిల్లాలోని ఒక వ్యవసాయక్షేత్రం



రసాయనిక ఎరువుల బస్తాలను పొలంవద్ద దించుకుంటున్న పశ్చిమ గోదావరిజిల్లా రైతు





## ఆమోదం పొందిన బిల్లులు - సెలక్టు కమిటీ సవరణలతో పంచాయతీ బిల్లు - తెలంగాణా మద్య నిషేధం సమస్య - కావలి కనుపూరు కాల్వలకు కేటాయింపు - భూసంస్కరణల అమలు

ఆంధ్రప్రదేశ్ శాసనసభ శీతాకాలపు సమావేశం ఈనెల 1వ తేది ప్రారంభమైంది. ఈ సమావేశం యీనెల 13తేది వరకే జరుగుతుంది. బహుశా యిది రాష్ట్రశాసనసభ తుది సమావేశము కావచ్చు. సమావేశం ప్రారంభంలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, పి. డబ్ల్యు. మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు మినహా మిగతా మంత్రులందరూ హాజరయ్యారు. కాంగ్రెసు శాసనసభ్యులలో చాలమంది సెలక్షన్ సందర్భంలో ఢిల్లీలో సమావేశమై వుండినందున, శాసనసభ సమావేశ ప్రారంభంలో హాజరుకాలేకపోయారు. ఈనెల 3 తేదినుండి శాసనసభ సమావేశాలు జోరుగానే జరుగుతున్నవి.

### బిల్లుల ఆమోదం

ఈసారి శాసనసభ సమావేశం ముఖ్యంగా కొన్నిబిల్లుల చర్చలకుద్దేశించబడింది. హైదరాబాద్ హౌసింగ్ బోర్డు (ఆంధ్ర విస్తరణ) బిల్లుపై తెలంగాణా ప్రాంతీయసంఘం నివేదికను దానిఅధ్యక్షుడు శ్రీ కె. అచ్యుతరెడ్డి; రాజేంద్రనగర్‌లో నెలకొల్పే గ్రామీణ విశ్వవిద్యాలయంబిల్లును, వ్యవసాయంలో తెగుళ్లు, రోగాల ఆంధ్రప్రదేశ్ విస్తరణ, సవరణ) బిల్లును వ్యవసాయమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి; భీమాపథకానికి సంబంధించి సివిల్ ప్రొసీజరుకోడ్ (ఆంధ్రప్రదేశ్ సమన్వయం, సవరణ) బిల్లును ఆర్థికమంత్రి

—కొరవ 9-వ పేజీలో




### కలెక్టరు డిసెంబరు కార్యక్రమం

నెల్లూరుజిల్లా కలెక్టరు శ్రీ మహమ్మద్ మద్రాల్ ఖాన్ డిసెంబరునెల కార్యక్రమం:— 11, 12, 17, 21, 22, 23, 24, 25, 29, 30, 31 తేదులు నెల్లూరు; 9 పొదలకూరు; 10 పొదలకూరునుండి నెల్లూరు; 13 నెల్లూరునుండి పొదిలి; 14 తర్లుపాడు, పొదిలి; 15 పొదిలి, కొండపి; 16 కొండపినుండి నెల్లూరు; 18 నెల్లూరునుండి కందుకూరు; 19 కందుకూరు; 20 కందుకూరునుండి పోపాడు, నెల్లూరు; 26 నెల్లూరునుండి గూడూరు; 27 వాలిరెడ్డిపాలెం, గూడూరు; 28 గూడూరునుండి నెల్లూరు చేరెదరు.

* * *

జాయింటుకలెక్టరు శ్రీ ఎస్.ఆర్. శంకరన్ డిసెంబరు కార్యక్రమం :— 11, 12, 13, 18, 19, 24, 25, 26, 31 తేదులలో నెల్లూరు; 9 ఆత్మకూరు; 10 బుచ్చి, నెల్లూరు; 14 నెల్లూరునుండి కనిగిరి; 15 కనిగిరి; 16 కనిగిరినుండి ఉదయగిరి; 17 ఉదయగిరినుండి నెల్లూరు; 20 నెల్లూరునుండి పొదిలి; 21 పొదిలి; 22 పొదిలినుండి దర్శి; 23 దర్శినుండి నెల్లూరు; 27 నెల్లూరునుండి సూళ్లూరుపేట; 28సూళ్లూరుపేట; 29 సూళ్లూరుపేటనుండి వెంకటగిరి; 30 వెంకటగిరి నుండి నెల్లూరు చేరెదరు.

### ఉదయగిరి పశు ప్రదర్శనం

మిషన్ కాంపౌండులో ఏర్పాటుచేయబడిన పశు ప్రదర్శనానికి జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ నలపాటి వెంకురామా

—కొరవ 11-వ పేజీలో.

పంటలకు పట్టే చీడలు-తెగుళ్లను
అమోఘముగా - మితవ్యయంతో సులభముగా నివారించుటకు

MICO

మైకోవారి చీడల-తెగుళ్ల మందులను వాడండి
డి. డి. టి., బి. హెచ్. సి., లిండేన్, ఎండ్రిన్, క్లోర్‌డేన్, హెప్టాక్లర్, మలాతియన్, థ్రైతియాన్, రాగి, మిశ్రమలు, గంధకములకు సంబంధించిన ఔషధప్రయోగాలకు యీ క్రిందివారితో సంప్రతించండి.

ది మైసూర్ ఇన్‌సెక్టి సైడ్స్ కంపెనీ,
31-ఏ. నార్తుబీచ్ రోడ్ — మద్రాసు-1.

